సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 36 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం | 18.05.2025



# కిక్కిరిసిన కాళేశ్వరం

అకాల వర్షానికి కుప్పకూలిన సదుపాయాలు

ఏడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం కష్టపడ్డ కలెక్టర్, ఎస్పీ

**కాళేశ్వరం, మన చౌరాస్తా :** పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సరస్వతీ పుష్కరాల్లో మూడో రోజు శనివారం కాళేశ్వరం భక్తుల తాకిడితో కిక్కిరిసిపోయింది. శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి త్రివేణి సంఘంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలని కుప్పకూలిపోయాయి. రోజురోజుకూ భక్తుల తాకిడి పెరుగుతుందని గమనించిన అధికారులు మాత్రం సౌకర్యాలు కల్పనలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో శనివారం మహాదేవపూర్ నుంచి కాలేశ్వరం వెళ్లే రహదారిలో సుమారు 7 కిలోమీటర్లు ట్రాఫిక్ జామ్ అయ్యింది. ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే రంగంలోకి దిగారు. ద్విచక్ర వాహనంపై తిరుగుతూ ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## టోల్ గేట్ రద్దు

సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరం వచ్చే భక్తుల వాహనాలకు టోల్ గేట్ వసూల్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రద్దు చేశారు. టోల్ గేట్ రుసుముతో ట్రాఫిక్ జామ్ ఎక్కువగా ఏర్పడుతుందని గమనించిన కలెక్టర్ భక్తుల వద్ద నుంచి టోల్ వసూలు చేయకూడదని ఆదేశించారు.









సీఎం రేవంత్‌రెడ్డిని 2

## కలిసిన కడియం

- రూ.87 కోట్ల పనులకు ప్రపాదనలు



అట్టలతో 3

## అద్భుతాలు..

- సచివాలయాన్ని తయారు చేసిన విద్యార్థి



గీత కార్మికులపై 3

## వేధింపులు ఆపాలి

- గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోపి

General News

# వెరిఫికేషన్ వేగంగా జరగాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, దీనికి సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కాగా క్షేత్ర స్థాయిలో పరిశీలన జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా చెప్పారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయన అన్ని మండలాల ఎంపీడీఓలతో జూమ్ మీటింగ్ ద్వారా వెరిఫికేషన్ కి సంబంధించి పలు సూచనలు చేశారు. ప్రతీ మండలం వారీగా వచ్చిన దరఖాస్తు లను సమీక్షిస్తూ ఎంత మేరకు వెరిఫికేషన్ జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకానికి సంబంధించి వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతంగా జరగాలని తెలిపారు. సమావేశం లో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవి లత, బీసీ సంక్షేమ అధికారి రవీందర్ పాల్గొన్నారు.

### సబ్సిడీపై జీలుగు విత్తనాలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవ కేంద్రాల్లో జీలుగు విత్తనాలను సబ్సిడీతో అందుబాటులో ఉంచిందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జనగామ జిల్లాకి 5 వేల క్వింటాలు జీలగ విత్తనాలు అలాట్మెంట్ ఇవ్వటం జరిగిందన్నారు. 30 కిలోల బస్తా ధర రూ.4,275 కిగాను రూ.2,137.5 సబ్సిడీ పోను రూ.2,137.5 చెల్లిస్తే రైతులకు అందిస్తామన్నారు. ఇది 2.20 ఎకరాలకు వస్తుందని , విత్తనాలు కావల్సిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ తో సంబంధిత ఏఈవోల దగ్గర పర్మిట్ పొంది అగ్రో సేవా కేంద్రాల్లో, వ్యవసాయ సహకర సంఘాల వద్ద విత్తనాలను పొందాల్సి ఉంటుందన్నారు.

# యూత్ కాంగ్రెస్ నిరసన



**జనగామ, మన చౌరాస్తా:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బిహార్‌లోని అంబేద్కర్ హాస్టల్‌లో దళిత విద్యార్థులను కలవకుండా పోలీసులు అడ్డుకోవడంపై జనగామ జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు శనివారం నిరసన తెలిపారు. జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోనాసి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో మోడీ, నితీష్ కుమార్ చిత్రపటాలను దహనం చేశారు. రాహుల్ గాంధీకి ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి, ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ దేశంలో లేకుండా చేయాలనే ఒక మతతత్వ బీజేపీ పార్టీకి త్వరలోనే దేశ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు సంపత్, అభినవ్, పవన్ రాజ్, జనగామా అసెంబ్లీ ఉపాధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శులు కృష్ణ గౌడ్, జనగామ మండల అధ్యక్షుడు ప్రకాష్ యాదవ్, లింగాల ఘనపురం అధ్యక్షుడు ఎండీ. అబ్బాస్, నర్మెట అధ్యక్షులు బుర్ర నరేశ్, రఘునాథపల్లి అధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా నాయకులు ఇటుకల జాస్లిన్, పడిగెం మహేష్, మండల ఉపాధ్యక్షులు ప్రసాద్, నాయకులు లవన్, మధు, శివ, అశోక్, అభిలాష్, నాగరాజ్, నాగరాజు, రఘు, వినయ్, మాణితేజ, శేఖర్, చందు, సిద్ధూ, అబ్దుల్, వినయ్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## సభ వేదిక నిర్మాణానికి భూమిపూజ

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సభ వేదిక నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన కీ.శే సీఎం రాఘవ రాజు కుమారుడైన సీఎం హరిచరణ్ రాజు విద్యార్థుల సౌకర్యార్థం తన సొంత డబ్బులతో ఈ సభవేదిక నిర్మించేందుకు ముందుకు వచ్చారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటరెడ్డి, ఏఏపీసీ చైర్‌పర్సన్ లత, హరిచరణ్ రాజు, యాదగిరి, స్టాఫ్ సెక్రటరీ లక్ష్మీనరసమ్మ, ఉపాధ్యాయులు శ్రీకృష్ణమోహన్, మల్లారెడ్డి, నరసింహారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రవికుమార్, రజిత, రిటైర్డ్ ఉపాధ్యాయులు గట్టు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కడియం



**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ప్రతిపాదనలు అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధిపై సీఎంతో చర్చించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పన, కార్యాలయాల నిర్మాణం, అభివృద్ధి పనులకు సంబంధించి రూ.87 కోట్ల ప్రతిపాదనలు ముఖ్యమంత్రికి అందజేశారు. ఎమ్మెల్యే కడియం వెంట ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఉన్నారు.



## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

**మన చౌరస్తా;బచ్చనపేట:** శ్రీచంద్రకళా నిలయం గురువులు పెరుమాళ్ల సంతోష్ పేరీని ఆధ్వర్యంలో శనివారం పేరిణి నాట్యం, ఆంధ్ర నాట్యం ఉప్పల్ మినీ శిల్పారామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ పద్మశ్రీ నవరాజ రామకృష్ణ నృత్య రీతులు అయినటువంటి పేరిణి, ఆంధ్ర నృత్య అంశాలు వారికి నృత్య నీరాంజనంగా వినియత గవ్య, బ్రహ్మగవ్య, తల్లానా, దశావతారాలు, దేవి శృతి, శబ్ద పల్లవి, మహాగణపతియే, రామదాసు కీర్తనలు పలు అంశాలు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమంలో జనగామ, బచ్చన్నపేట, ఆలేరు, స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Local News



# అట్టలతో అద్భుతం

- తెలంగాణ సచివాలయం తయారు చేసిన విద్యార్థి
- అబ్బుర పరుస్తున్న అక్షయ్ గౌడ్ రూపకల్పన

**ఘట్కేసర్, మన చౌరాస్తా :** పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థి అట్టలతో తెలంగాణ సచివాలయం రూపొందించాడు. అచ్చు గుద్దినట్లు అట్ట పెట్టెలతో అత్యద్భుతంగా తీర్చిదిద్దాడు. ప్రత్యేకమైన నిర్మాణ శైలితో కొత్త సచివాలయం తెలంగాణ రాష్ట్రానికి ఓ ఐకన్ మాదిరిగా రూపుదిద్దుకుంది. అలాంటి క్లిష్టమైన సచివాలయం నిర్మాణానికి అట్టలతో నమూనా తయారు చేశాడు బాలగోని అక్షయ్ గౌడ్ అనే విద్యార్థి.

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం పోచారం గ్రామానికి చెందిన బాలగోని అక్షయ్ గౌడ్.. నారపల్లిలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడు. వినూత్నంగా ఆలోచి



స్తూ.. రోజూ కొంత సమయం కేటాయించి తెలంగాణ సచివాలయం నమూనాను తయారు చేశాడు. ఖాళీగా ఉన్న సమయాల్లో సజనాత్మకంగా ఆలోచించే అక్షయ్ గౌడ్.. ఇప్పటికే అట్టలతో తాము నివసిస్తున్న ఇంటి నమూనా, ట్రాక్టర్, ట్రక్, జీపులను తయారు చేశాడు. అవి తయారు చేయడంలో నేర్పు రావడంతో ఇప్పుడు తెలంగాణ సచివాలయం నమూనాను అట్టలతో రూపొందించాడు. అంతేకాదు.. అట్టలతో తెలంగాణ సచివాలయం నిర్మించడంతో పాటు.. రిమోట్ సిస్టంతో లైటింగ్ అమర్చాడు. ఈ నమూనా, రిమోట్ లైటింగ్ సిస్టం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంటోంది. అందరి ప్రశంసలు అందుకుంటోంది. అక్షయ్‌గౌడ్ ప్రతిభను స్థానికులు ఎంతగానో కొనియాడుతున్నారు. అటు చదువులోనూ చురుగ్గా ఉండే అక్షయ్‌గౌడ్, ప్రతీ పరీక్షలోనూ క్లాస్ ఫస్ట్ ర్యాంక్ సాధిస్తున్నాడు. క్రీడా పోటీల్లోనూ పలు బహుమతులు సాధించాడు. చదువుతో పాటు.. క్రియేటివిటీగా ఆలోచించేందుకు తనకు సహకరిస్తున్న తల్లిదండ్రులు బాలగోని నర్సింహగౌడ్, లక్ష్మి తనకు రోల్ మోడల్ అని అక్షయ్ పేర్కొన్నాడు. అలాగే, తమ స్కూల్ చైర్మన్ సామల సందీప్‌రెడ్డి అన్ని రకాలుగా తనకు ప్రోత్సాహం అందిస్తున్నారని అంటున్నాడు. తనకు మరింత ప్రోత్సాహం అందిస్తే.. మరిన్ని సృజనాత్మక ప్రయోగాలు చేయగలుగుతానని ధీమాగా చెబుతున్నాడు.

# గీత కార్మికులపై వేధింపులు ఆపాలి

**జనగామ రూరల్, మన చౌరాస్తా :** గీత కార్మికులపై వేధింపులు ఆపాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి డిమాండ్ చేశారు. గీత కార్మికులు కల్తీ కల్లు అమ్ముతున్నారని లైసెన్సులు లేకుండా ఇల్లీగల్ టాపింగ్ చేస్తున్నారని అసత్య ఆరోపణలతో ఫిర్యాదులతో గీత కార్మికులను వేధిస్తూ ఇబ్బందులు పెడుతున్న హైదరాబాద్ కు చెందిన మున్నూరు కాపు కులస్తుడు ఖాతా ప్రవీణ్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు జనగామ జిల్లా పసరమడ్ల గ్రామంలో కుర్రముల సిద్దయ్య, కుర్రముల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో గోపి పాల్గొని మాట్లాడారు. గీత కార్మికుల ఉపాధి మీద వృత్తి మీద దెబ్బతీయడం కోసం హైదరాబాద్ నగరానికి చెందిన ఖాతా ప్రవీణ్ గత కొంతకాలంగా కల్లుగీత కార్మికులు లైసెన్సులు లేకుండా ఇల్లీగల్ టాపింగులు చేస్తున్నారని ఆరోపణలు చేస్తూ ఎక్సైజ్ జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేసి వృత్తి వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఖాతా ప్రవీణ్ తన భూమి పక్క రైతులు కదారు శివ, బొందుగుల కిష్టయ్య మధ్యన భూమి గట్ల వివాదాలు కొనసాగుతా ఉన్నాయని, పంచాయతీలో దూడల రాజు, కల్లెపు భాను, కల్లెపు మధు, శివకు, కిష్టయ్యకు అనుకూలంగా కోర్టులో సాక్ష్యం చెప్పారని తనకు అనుకూలంగా సాక్ష్యం



చెప్పారనే ప్రవీణ్ మనసులో దురుద్దేశం పెట్టుకొని గీత కార్మికులను లక్ష్యంగా చేసుకొని వృత్తిని దెబ్బతీయడం కోసం తప్పుడు చర్యలను పద్ధతులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రవీణ్ తప్పుడు చర్యలను అడ్డుకట్ట వేసి అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మార్క ఉపేందర్, వడ్లకొండ వెంకటేశ్వర్లు, కుర్రముల పరుశురాములు, రాంపల్లి మైసగౌడ్, సుధాగోని అంజనేయులు, కొర్రెముల చంద్రమౌళి, తాండూరి ఆంజనేయులు, కుర్రేముల ఆంజనేయులు, దూడల మైసగౌడ్, దూడల శ్రీధర్, కుర్రముల శ్రీను, కుర్రముల నాగభూషణం, శంకర్, చిన్న రాములు, కన్న పవన్, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రముఖ వ్యాపారి లక్ష్మీనారాయణ మృతి

### ఎమ్మెల్యేతో సహా పలువురి సంతాపం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణానికి చెందిన వ్యాపారి లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ సభ్యుడు లయన్ మాదంశెట్టి లక్ష్మీ నారాయణ (71) శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. కుటుంబ సభ్యుల అనుమతితో నేత్ర దానం చేసి ఇరువురు అందులకు చూపు కల్పించుటకు దోహదపడ్డారు. నేత్రదానం స్వీకరించిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్యశాల వరంగల్ ప్రతినిధి గోకారపు నరేందర్ నేత్ర దాత కుమారుడు మాదంశెట్టి రాముకు ధృవ పత్రం అందజేశారు. కొద్ది రోజులుగా అస్వస్థతో ఉన్న లక్ష్మీనారాయణ శనివారం శాశ్వతంగా కన్ను మూశారు. మృతి వార్త తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆబాద్ అధ్యక్షుడు డా.నాగేశ్వర్ రావు, పూర్వ జిల్లా గవర్నర్లు డా. డా.లవకుమార్ రెడ్డి, కన్న పరశురాములు, జోన్ చైర్మన్ శ్రీభాష్యం రఘు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు డా .గంగిశెట్టి ప్రమోద్ కుమార్ గుప్త, మాజీ ఎమ్మెల్యే సి.హెచ్ రాజిరెడ్డి, సీపీఐ నాయకులు సంతాపం ప్రకటించి నివాళులర్పించారు. పారిశ్రామిక వాడ ప్రముఖులు, లయన్స్ నాయకులు ఆర్యవైశ్య మహాసభ సభ్యులు, పుర ప్రముఖులు రాజకీయ నాయకులు పారిశ్రామికవాడలో ఉన్న ఆయన గృహం సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. దివంగత లక్ష్మీనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని దుఃఖిత కుటుంబ సభ్యులకు ఓదార్పు పలికిన వారిలో కత్తుల రాజిరెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, చింతకింది మల్లేశం, బక్క నాగరాజు, రాముని శ్రీనివాసులు, బుస్స సిద్దేశ్వర్ ఎం.అశోక్, వేంకటలింగం, టి.వెంకటమల్లారెడ్డి, రేణుకుంట కృష్ణ బెజుగం బిక్షపతి తదితరులు ఉన్నారు.



# మైనార్టీ అడ్మిషన్లకు సహకరించాలి

### – జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విక్రమ్ కుమార్

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో ఐదో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మైనార్టీ అడ్మిషన్ల కోసం ముస్లిం మత పెద్దలు సహకరించాలని జనగామ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ కోరారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో శనివారం వేరువేరుగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ముస్లిం సంక్షేమం కోసం కృషి చేస్తుందని, వారి అభ్యున్నతికి, అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో ఉచిత నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందజేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థి సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ముస్లింలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లాలోని ఆయా మసీదుల మత గురువులు, పెద్దలతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ కె.కుమారస్వామి, కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్ బాబు, అధ్యాపకుడు సల్మాన్, సిబ్బంది రామగిరి, సిద్దులు, ఫసి పాల్గొన్నారు.




# నయనతారను ఒప్పించేశారు

## చిరు సరసన మరోమారు ఓకే

ఒక్కోసారి అలా అలా జరిగిపోతుంది. అయితే దేనికైనా టైమ్ రావాలి... అంతే! అగ్ర కథానాయకుడు చిరంజీవి , దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఒక కొత్త సినిమా పట్టాలెక్కిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథానాయికగా నయనతార నటించనున్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆ వార్తలను నిజం చేస్తూ.. నయనతార కథానాయికగా నటిస్తున్నారని టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఓ ఆసక్తికర వీడియోను ఈ సందర్భంగా పంచుకుంది. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తున్నారని చెప్పింది. ఒక ఆసక్తికర వీడియోను పంచుకుంది. వీడియో చివర్లో చిరంజీవి మేనరిజంలో 'హలో మాస్టారు.. కెమెరా కొద్దిగా రైట్ టర్నింగ్ ఇచ్చుకోమ్మా ' అంటూ ఆమె చెప్పిన సంభాషణలు ఆకట్టుకునేలా ఉన్నాయి. టీమ్‌లోకి ఆమెను స్వాగతిస్తూ చిరు సైతం పోస్టు పెట్టారు. హ్యాట్రిక్ మూవీకి స్వాగతం. ఆమెతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' తర్వాత చిరు - నయన్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది. తనదైన మార్క్ కామెడీ, యాక్షన్‌తో అనిల్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సాహు గారపాటి, చిరంజీవి తనయ సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు.. ఇందులో తన అసలు పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో నటించనున్నారు. ఇందులో ఇద్దరు కథానాయికలు కనిపించే అవకాశం ఉందని ఓ పాత్ర కోసం అదితిరావు హైదరిని సంప్రదించారని సమాచారం. భీమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

